A NO - 277

A·NO 2777.
Tel

NATIONAL ARCHIVES OF INDIA

వందేమాతరం.

[illegible]RAJYA GITAMRU[illegible]

# స్వరాజ్యగీతామృతము.

2717
Tel

" మొదలిడరు విఘ్నభీతిచే మూర్ఖజనులు
విడిచెదరు మధ్య మధ్యముల్ విఘ్ననిహతి
మొదలిడిరయేని యది తుదముట్టువఱకు
వదలిపెట్టరు కార్యంబు ప్రాజ్ఞతములు."

ముద్రారాక్షసము.

" తనిసిరే వేల్పు లుదధిరత్నముల చేత
వెఱచిరే ఘోరకాకోలవిషముచేత
విడచిరే యత్న మమృతంబు వొడముదనుక
నిశ్చితార్థంబు విడువరు నిపుణమతులు."

భర్తృహరి.

శ తా వ ధా ని

పురాణం సూర్యనారాయణతీర్థులవారిశిష్యులును,

విశాఖపట్టణవాస్తవ్యులునగు

బాలకవి వడ్డాది సీతారామాంజనేయులు,

[illegible]డిపెది కాశీవిశ్వనాథశాస్త్రిగార్లచే

రచియి[illegible]బడి

[illegible]డియె.

NATIONAL ARCHIVES LIBRARY
No 2777
Date 2·3·72
GOVT. OF INDIA

1 - తిలకమహారాజనాటకము. పోస్టేజికాక 1-0-0.

2 గాంధివిజయధ్వజనాటకము. పోస్టేజిగాక 1-0-0

చరిత్ర ననుసరించి ఇందనేక చమత్కారములు గలవు.

దొరకువారు :— కవిరాజు. రాజమండ్రి

NATIONAL ARCHIVES OF INDIA

2777

# తొలిపలుకు

---

సోదరులారా! మాటల కిది కాలముకాదు. చేతలను పవలసినదియే. దేశసౌభాగ్యము కష్టజీవులపై నాధారపడియున్నది. మహాత్ముని యాశయమును నిదియే.

మనదేశమున జనసామాన్యము నిరక్షరాస్యులు. దేశదైన్యమువారికి సుబోధముగావలెనన్న నిర్భాగ్యమైన గ్రామ్యభాషయే నేడు శరణ్యము. మనసోదరకష్టజీవులు, వినికిమా మునసే సులభముగా గ్రహించి సర్వకాలసర్వావస్థలయం ను మాతృనామసంస్మరణమున పుణ్యార్జనముచేసి ధన్యులగుటకు "భారతమాతగీతము" ను మే ముద్దేశించితిమి.

ఇది కావ్యముకాదు—ప్రబంధమా?—అదియును గాదు—ఇదియేదియో నిర్ణయింప మాపనిగాదు—కాని, మర్త్యుల కమరత్వముసిద్ధింపఁజేయు స్వరాజ్యగీతామృతమని మావాదు........ఇఁక మాతొలిపలుకులతో మిమ్ము విసుఁ చునదియు లేదు.

తమకుఁ దెలిసినంతవఱకు తమవారికిఁ దెలియఁ జెప్పి లఁజేయుటే మానవవిధి. ఇది దైవశాసనము; అనుల్లంఘ యము. కావున, మాయోపినంతవఱకు "నుడుతభక్తి" నునట్లు ఆంధ్రప్రపంచమునకు పుష్పాంజలి నిడుచుంటిమి.

గీ. బాలవాక్యంబె భువి బ్రహ్మ । వాక్యమనెడు
మునివరేణ్యుల నుడువు ల । మోఘమేని
అలరుగాక! స్వరాజ్య ప । ట్టాభిషేక
మారు నెలలందె యు[illegible]గా । భారతాంబ.

# అంకితము.

అలఘుతిమిరపరిహారసూర్యాతపంబు
శాశ్వతానందమోక్షైక సాధనంబు
అఖిల విశ్వప్రపంచకళ్యాణదంబు
అమలతర మాతృభక్తికి నంకితంబు.

# గురుస్తుతి.

సీ. అవధానముల మహాకవిరాజులనునైన
గోటమీటంజాలు మేటియెవఁడు
భారతీయుల పూర్వవైభవంబును దెల్పి
స్వేచ్ఛసంధింప భీష్మించె నెవఁడు
బహుళశాస్త్ర పురాణపారంగతుండన్న
బిరుదావళులగాంచి వరలునెవఁడు
బంధచిత్రాశుగర్భ కవిత్వములయందు
నిరుపమానప్రభా నియతి యెవఁడు
గీ. అట్టి మాగురువరేణ్య సింహపరితాపుఁ
డౌ పురాణము వంశరత్నాకరేంద్రు
సూర్యనారాయణాఖ్య యశోవిశాలు
నాత్మనిరతంబు దలతు మే[illegible]నుతులభక్తి.

వందేమాతరం.

# స్వరాజ్యగీతామృతము.

## భా ర త మా త గీ త ము.

("సిరిసిరిమువ్వ" వలె)

దండాలు దండాలు భారతమాత.
అవి, అందుకొని దీవించు, భారతమాత
గాంధీ మహాత్ముఁడు, భారతమాత
నీ ముద్దుకొడు కుండంగా భారతమాత
మా కేమియును భయములేదు భారతమాత
మా కేమియును కొదువలేదు భారతమాత
తెల్లోళ్లుం టుండగానే భారతమాత
మాకు చిప్ప చేతి కొచ్చిందీ, భారతమాత
మూడువంద లేండ్లక్రిందా, భారతమాత
అల కుంపిణోడు దిగినాడే భారతమాత
దిగి యూరకున్నాఁడా? భారతమాత
మా దేశమంతా దోసుకెల్లే భారతమాత
కుంపిణిరాజ్య మంతరింప భారతమాత
అల సీమరాణి గద్దెక్కె భారతమాత

శ్రీముఖమును నెకటిచ్చే భారతమాత
గంపెడాసతో చూస్తూంటే భారతమాత
అది గాలిబుంగ యై పోయె భారతమాత
నిరంకుశాధికార మొచ్చి భారతమాత
మ మ్మేమ్రుకొని తినుచుండె భారతమాత
నీపాదా లొక్కటి తప్ప భారతమాత
మా కిప్పు డింక దిక్కేది ? భారమాత
నీవు రత్నాల తల్లివే భారతమాత
నీవు పైరుపంటల నిక్షేపం భారతమాత
మాపాలి కామధేనూ భారతమాత
నీవుమాపాలికల్పవృక్షం భారతమాత
పాడిపంటల మాలక్ష్మి! భారతమాత
మా మొఱ్ఱ లాలకింపుమమ్మా భారతమాత
క్రూరలైన కొట్టకుండ భారతమాత
మాకత్తి కూడ లాగినాఁడే భారతమాత
భూమి దున్ని బ్రతుకపోతే భారతమాత
ఎంత పెద్దపన్ను వేసినాఁడే! భారతమాత
వర్తకమంతానుకూడా భారతమాత
ఆడె గుత్త కొన్నాడంటా భారతమాత
ఆడె సందరమంత త్రవ్వినట్లు భారతమాత
ఉప్పుమీద పన్నంటా భారతమాత

అడవులన్ని ఆడివమ్మె భారతమాత
అడుక్కు తినడం మాదవమ్మె భారతమాత
భోగమంత వాడిదాయె భారతమాత
బాధలన్ని మావమ్మె, భారతమాత
రక్షిస్తానంటువచ్చె భారతమాత
మాకుశరణు లేకయున్నాదే భారతమాత
ఆడిరాజ్యమంతా పాలిపట్టు భారమాత
మే మందులోని యోగలము భారతమాత
ఆడి తీపితీపి మాటలకు భారతమాత
మా పెద్ద లంత మోసపోయె భారతమాత
నేడు గుండెలలోను మాకు భారతమాత
ఆడు పిరికిమందు పోసినాడే భారతమాత
అందరు కల్సియుండకుండా భారతమాత
ఆడు యిడదీసి యేలుతాడే భారమాత
సదువుకొన్న పెద్దలంతా భారతమాత
మాకొంప తీస్తున్నారే భారతమాత
తల్లి రొమ్ముపాలుత్రాగి భారతమాత
నీ రొమ్ముగుద్దుచున్నారే భారతమాత
కన్నబిడ్డలె శత్రులైరి భారతమాత
నీవు మన్నించి దిద్దుకొమ్మా భారతమాత
కొత్త బాస తెచ్చినాడే భారతమాత

మాబాసలన్ని రూపుమాసె భారతమాత
ఆడు సదువు సెపుతాడంటా భారతమాత
కీసరి బాస సెపుతాడే భారతమాత
బానిస సదువె సెపుతాడే భారత॥
మాకు మాయసదువు సెపుతాడే భారతమా॥
మాయదారి సదువు సదివీ భారత॥
నీమాట తలసి కొనరాయె భారత॥
దేశబాస నేర్చుకోడం భారత॥
యెంతో దోసమని తలుస్తారే భారత॥
అమమ్మ యెంతదోహం భారత॥
నీకు సేయఁ దలఁచు కొన్నారె భారత॥
శూరుమానం పెద్దలను భారత॥
మేము తలసుకొంటె పాపమాయె భారత॥
కేసరి బాస తెలిసినోడే భారత॥
ఎంత ఘనుఁడని తలసుకొని భారత॥
ఆకీసరిబాస తెలియనోణ్ణే భారత॥
వట్టి మూర్ఖుఁడని తలుస్తామే. భారత॥
యీ యిసపు సదువుకొన్నా భారత॥
మావృత్తులు నశించిపోయె భారత॥
ముచ్చి మఁమ్మాటికిస భారత॥
మాకు మూడువృత్తులె మిగిలినాయి భారత॥

## స్వరాజ్యగీతామృతము.

కసికార మింతలేకా భారత॥
మొనక గోయి తీయనేర్చినారే భారత॥
కాసింతైన సిగ్గులేక భారత॥
కాళ్ళు గుద్ధ నేర్చినారే భారత॥
గోసెపెట్టు కోలేనోణ్ణి భారత॥
వాడు సేనాప జంకరమ్మ భారత॥
పేరెన్నిక గన్నతల్లి భారత॥
నీశక్తిమరచి పోనారే భారత॥
మాతోంటి సదువు మాకిచ్చి భారత
యీ దగాబుద్ధి పోగొట్టా భారత
పాడిపంటల మాలక్ష్మి భారత॥
మాయిన్నపం మన్నించూ భారత॥
కోర్టులంటూ వచ్చినాయీ భారత॥
మాకొంపలు కూలబడిపోయె భారత॥
కోర్టువచ్చి మాలోనూ భారత॥
నేడు పార్టీలు పుట్టినాయె భారత॥
మాలో మాపు యజ్యమాడి భారత॥
వకీళ్ల పాలయినామె భారత॥
ఆడెంత చమతకారోడూ భారత॥
న్యాయమంత అన్యాయం భారత॥
అన్యాయమును న్యాయముగ భారత॥

NATIONAL ARCHIVES OF INDIA

ఆడు సిటికెంగోను వోడించి భారత॥
యిట్టె తారుమారు సేస్తాడే భారత॥
ఆడు తెలలు మార్సేస్తాడే భారత॥
డబ్బుకోసం మాన మమ్మో భారత॥
ఆడు లంజబ్రతుకు బ్రతుకుతాడే భారత॥
కొంతడబ్బొకీళ్లపాలు భారత॥
కొంతడబ్బు సొచ్చుం పాలు భారత॥
మాట్లాడితేని లంచాలు భారత॥
అడుగడుక్కి డబ్బుఖర్చు భారత॥
యింత డబ్బోసుకుంటున్నా భారత॥
నిబద్దిగా న్యాయంలేదు భారత॥
గెల్చినోడు యింటికాడ భారత॥
మఱి ఓడినోడు యీడిబడి భారత॥
నెత్తి మొత్తుకొనుటాయె భారత॥
ఇంతఖర్చు యేటికమ్మా భారత॥
యింతశ్రమ యెందుకమ్మా భారత॥
మేము కడుపులో సల్ల కదలకుండా భారత॥
మావూరు పెద్దలు సెప్పు మాట భారత॥
మాం యినుకుంటె సిక్కింది ? భారత॥
సూరీడు సందిరుడూ భారత॥
సొచ్చులైన కాలమల్లె భారత॥

తాటాకు పత్రాలు భారత॥
మంటగాలిపోనాయి భారత॥
శిలమీద శాసనాలు భారత॥
సిందయి పోనాయి భారత॥
ష్టాంపుకాగితాలు వచ్చె భారత॥
మాలో యిస్నాసం పోనాదే భారత॥
మాకు కావేసి లెచ్చిపోయె భారత॥
యిల్లమ్మితే ష్టాంపుఖర్చు భారత॥
భూమి అమ్మితే ష్టాంపుఖర్చు భారత॥
అప్పిస్తె ష్టాంపుఖర్చు భారత॥
అది యిది అనసేలా భారత॥
మాట్లాడితే ష్టాంపుఖర్చు భారత॥
న్యాయ మెప్పుడైన కానీ భారత॥
మనము కొనియెరిగియున్నామా॥
మేము కులపెద్దల నెట్టుకొని భారత॥
ఆళ్లుచెప్పినట్టా యినుకుంటాం భారత॥
పాడిపంటల మాలక్ష్మి భారత॥
మాయిన్నప మాలించు భారత॥
బిరుదుతోకలాసించి భారత॥
పెద్దలు తిరుగులాడుతున్నారే భారత॥
ఎంతనీచమైన చేస్తారే భారత॥

నీకడుపు చెరుపబుట్టేరే భారత॥
నీగౌరవము సెడతీసి భారత॥
యెంత సిగ్గుమాలియున్నారే భారత॥
శాసనాలసభలంటా భారత॥
వట్టి సేతకాసి సభలమ్మా భారత॥
మనమాట చెల్లని సభలలోకి భారత॥
మాకంగీకారంలేకున్నా భారత॥
యీంళ్ళు తగుదుమని యెల్తారే భారత॥
ఆళ్లసిగ్గు బొగ్గులెపోనూ భారత॥
యిపుడు తెల్లమొగాతేసేరే భారత॥
మనమాట చెల్లనినాడేలా భారత॥
ఆళ్ళు సభలలోకి యెల్లడం భారత॥
బుట్టపాగా లెట్టికొనీ భారత॥
మళ్ల కొత్తపన్నులు గట్టినారే
ఉన్నపన్నులె గట్టలేకా భారత॥
మేము ఘోస పెట్టుసుంటేసి భారత॥
మాపాలి యమదూతలయి భారత॥
యీకొత్త పన్ను లెక్కడొచ్చే భారత॥
ఆలి మెళ్లో పుస్తిపూస భారత॥
అన్ని అమ్మజూపేసినామె భారత॥
నూటతొంభై మూడుకోట్లు భారత॥

సిస్తు దస్తు చేస్తాడే భారత॥
పరిజలకోసమయినఖర్చు భారత॥
ఒక్కయిరువైమూడుకోట్లు సుమ్మ భారత॥
మిగిలిన రూపాయలకూ భారత॥
ఆళ్ళు పూచీదార్లు కారంటా భారత॥
యిదెక్కడిన్యాయమమ్మ భారత॥
పండినా యెండినా భారత॥
శిస్తు గట్ట దప్పదమ్మ భారత॥
పండుతున్నా సస్యమంతా భారత॥
యింగ్లాండునకు పోసేలా భారత॥
నీకన్నబిడ్డలు కూడులేక భారత॥
నిరుపేదలయిమనుచుండె భారత॥
యిది యది యనసేలా భారత॥
యెల్లదినుసు పోతున్నాదె భారత
మా గొడ్డులేని బ్రతుకకుండా భారత॥
వట్టిగడ్డికూడ పోతుంతే భారత॥
డబ్బుమీద మెరపడి భారత॥
మాగొంతుక కోసుకుంటున్నామె భారత॥
నీకుపుట్టి నీయన్నం భారత॥
తిననేరకున్నామె భారత॥
నీవురత్నాలతల్లివే భారత॥

నీవు పైరు పంటల నిక్షేపం భారత॥
నీవు మాపాలికామధేను భారత॥
నీవు మాపాలి కల్పవృక్షం భారత॥
పాడిపంటల మాలక్ష్మీ భారత॥
నీ భాగ్య మనుభవించలేక భారత॥
మేము కాళ్ల దన్నుచున్నా మె భారత॥
మారైతోళ్లకి బుద్ధిలేదూ భారత॥
పండుతున్న పంటలన్నీ భారత॥
వతనికే పంపుతారే భారత॥
సీమ కంపుతున్నారే భారత॥
పత్తి వతనికంపకుండా భారత॥
మారైతోళ్లకి బుద్ధిసెప్పూ భారత॥
మాబెల్ల మచ్చులన్ని పోయీ భారత॥
మాకు మెనుకముక్కల పనసదార! భారమాత॥
అమ్మమ్మ కన్నతల్లి భారత॥
వతని వస్తు వేకమైనా భారత॥
కొనకుండా బుద్ధిసెప్పూ భారత॥
కట్టబట్ట తినగ తిండి భారత॥
ఒక్కపూటకైన లేదమ్మా భారత॥
చాకిరైన సేయంగా భారత॥
మాకు శక్తికూడ లేదమ్మా భారత॥

యింత సత్తువైన లేదమ్మా భారత॥
మేమెప్పుడును యింతబాధ భారత॥
పడి యెరుగమోయమ్మ భారత॥
అమమ్మ మాలక్ష్మీ భారత॥
నీకెంతకష్ట మెంతకష్టం! భారత॥
మాసాలోళ్ళు బ్రతుకకుండ భారత॥
ఆళ్లబాటన వ్రేళ్లు నరికినాడే భారత॥
గుడ్డలెంత్రాలు వచ్చి భారత॥
మామగ్గాలు పడ ద్రోసె॥
బట్టలు నేసె యంత్రాలు॥
మాకు కలనైన వద్దమ్మా॥
మాకూలి పడిపోతుందే॥
మాబ్రతుకె చితికి పోతుందె॥
యింటింట రాట్నంపెట్టి॥
నీకంటె నీరొత్తు ముమె॥
అమ్మమ్మ కన్నతల్లీ॥
మామనవు లాలించు మమ్మా॥
అరవైకోట్లరూపాయలు॥
యేట బట్టలమీద పోతుందే॥
అబ్బబ్బ యెంతసొమ్ము!
ఆళ్ల పొట్టబెట్టుచున్నామె॥

డబ్బంత పట్టికెళ్లీ॥
ఆడి కొంప నింపుతున్నాడె॥
మారాట్నం మూలపడగానే॥
మహాలక్ష్మి మమ్మి యిడిసిపోయె॥
ఆనాడు మొదలుకొని॥
మాకు గంజినీళ్ళు కరవయ్యె॥
యింక వతని బట్టలు కొనకుండా॥
నీవు ఘోరమైన వ్రెట్టుబెట్టూ॥
ఆడక్కడినుండి వతని కాడ్కి॥
పెద్ద డబ్బు కాల్వగట్టినాడె॥
ఎలుగుగొడ్డు తేనెపట్టు॥
యెల్లు మాయం చేస్తుందో॥
మాడబ్బంత తెల్లోళ్లు॥
మాయ చేస్తూన్నారె॥
మావంటినున్న రక్తంపోయి
నేడు దుమ్ములే మిగిలినాయి॥
కట్టుబట్ట తినెడి తిండి॥
వతని కాడ్కి పోతుందే॥
తిరిగి మాకు వచ్చేయి॥
మానల్లదొరల నెక్కటయిలు॥
వారి పిల్లలకు పాలబుడ్లు॥

వారు తిండి తినగ చిప్పదోప్పా॥
వారూతగోని చేతికట్టా॥
వారు కాల్చంగ సిగరెట్లు॥
వారు దాగి దొర్ల విస్కీలు॥
అరవైకోట్ల రూపాయలు॥
యేట తాగుడు మీాద పోతుంతే॥
ఎంతబుద్ధి తక్కువమ్మా॥
మేమిప్పుడైన బుద్ధికల్గీ॥
నీపాదాల తోడమ్మా॥
మే మెప్పుడును తాగమమ్మా॥
నీపాదాల నొట్టుకొనీ॥
మే మొట్టోటు కొంటున్నామె॥
నిజమాడ వీలు లేదు॥
"రామరామ" యూటె బూతు
మాకాళ్ళు సేతులు గట్టేసి॥
మానోరు మూతపెట్టినారె॥
నోరువాయిలేని మాపై॥
యీాఘోరమైన శాసనాలా?॥
అల్లఘోరమైన యుద్ధములోను॥
మాడబ్బూ ప్రాణం పుచ్చుకొని॥
మాజన్మ హక్కు మింగేటి॥

అల్ల "కాలటు శాసన" మిచ్చె.
అది నల్లత్రాచుపామమ్మా!
నలబైమూడు కట్లపాము!
దిక్కులేని దీనులకు॥
అల్లదేవుడే దిక్కమ్మా॥
మాదేవదేవుండు॥
మమ్మేలు కొనే మారాజు
మాగాంధీమహాత్ముండు॥
నీవు నోచుకున్న నోముపంటా॥
ఈఘోరమంతా సూడలేక॥
మమ్మ సత్యవ్రతము పట్టించె॥
నిజమాడితె నిష్ఠూరం॥
ఉన్నదంటె ఉలికిపాటు॥
పంజాబుదేశమందు॥
అయ్యో! ప్రాణాలు దీసినారే॥
కండ్లిప్పని బిడ్డలను॥
కొరడాలతో బాదినారె॥
యెండబెట్టి సంపినారె॥
గుండ్లేసి చెండినారె॥
మావాపలేని తల్లులను॥
పొడిసి పొడిసి చంపినారె॥
ప్రాణాలు పోతెపోయె॥

అసలు, మానముకె మోసమొచ్చె
భర్తపోయి యేడుస్తుండా॥
మాతల్లి బట్టలొలిసేసి॥
ఒలిసి మానం సెడిపేసి॥
ముళ్ళ పాలుచేసినారే॥
అయ్యొయ్యొ! యెంతసిగ్గా!
శిశుహత్య స్త్రీహత్య॥
భ్రూణహత్యలు చేసినారే॥
రాజ్యానికి పట్టినట్టి॥
ఈసైతాన్ని వదలగొట్టు॥
మా మానమంతా మాసిపోయె॥
మాకింక స్వేచ్ఛ యెక్కడమ్మా॥
మామత మంతా మొదలెపోయె॥
మా ఆచార మహుగంటె॥
ఇస్లాము మతముకూడా॥
అడుగంటి పోయిందె॥
మతాలన్ని మాసిపోయె॥
అవి నిలుపనీదె భారమమ్మా॥
నీపాదా లొకటె తప్ప
మాకు దిక్కు-వేఱె లేదమ్మా॥
దొరలు పెట్టుబాధలకు॥

మేమోర్వ లేకయున్నామే!
నీమానమును నిల్పంగ॥
మాప్రాణమైన ఒగ్గుతామె॥
అమ్మమ్మ కన్నతల్లీ!
మా పెద్దన్నలని(దనుండి॥
యిప్పుడైన లేవగొట్టు॥
లేకుంటె బ్రతుకేసున్న॥
నీముప్పయైదుకోట్ల ప్రజలు॥
స్వరాజ్య మారు నెలలలోనె॥
నడుముకట్టి తెచ్చుశక్తి
యిచ్చి మమ్మురక్షించు॥
ప్రాణం పోయె టప్పుడైన॥
మమ్ము సత్యం తప్పనీయకమ్మా॥
మే మెంవరిని హింసించకుండా॥
మాకు ధైర్యమిచ్చి రక్షించు
నీకన్న గంపెడు బిడ్డలుండ॥
నీకు విజయము నిశ్చయమమ్మా॥

## —* స్త వ రా జ ము. *—

---

చ. యుగయుగమందు ధర్మమిల నూర్జితపద్ధతినిల్పి, యుద్ధరిం
పగఁబ్రభవింతునన్న నిరవగ్రహుఁడార్యుఁడు, "శ్రీకృష్ణమూర్తిపెం
పెగయఁగ గర్మయోగియన నిప్పుడు గాంధిమహాత్ముఁడట్లు పు
ట్టుగఁగనే; నీదు జన్మము కడుంగడు ధన్యము! భారతాంబరో.

సీ. నాఁడర్జునునిరీతి నేఁడల్లసాకతా
లిని ధర్మయుద్ధమ్మునను దనర్చె
నాఁడు యాదవులట్లు నేఁడెల్లరను లస
ద్భక్తి సుధాపానరక్తి దేర్చె
నాఁడుపాంచాలి జంపాన నేఁడల్ల పాం
చాలమానము కావ శపథమూనె
నాఁడుదుర్నయులట్లు నేఁడు నిరంకుశ
ప్రభుతకు సింహస్వప్నంబయయ్యె

గీ. హరిమొగాడె! గాంధిమహాత్ముఁడన్ఘనమూర్తి,
నీతపఃఫల, మెంతవర్ణింపనేర్తు!
సందియంబేల? శుభము నిశ్చయము నీకు
భారతాంబరో! పండె నీభాగ్యసీమ!

సీ. నైరోపప్రభుత్వమ్ము భారతీయులకు "జే
జేహసాద" నునట్లు జేసినాఁడు
దక్షిణాఫ్రిక ప్రభుత్వమ్మొనర్చిన హైంద

వావమానమ్ముదూటాడినాడు
చెంప్రానుత్రోటలర్ల శిరముజూపినయాంగ్ల
దౌష్ట్యమ్ము మొదలంటదఱిగినాడు
అహమదాబాదునం దైందవకార్మిక
కూటానకు జయమ్ము కూర్చినాడు
గీ. మొన్న కౌలటు శాసనమ్ముఁ గడంక
చెలగి నామావశిష్టమ్ము జేసినాడు
దివ్యసత్యాగ్రిహవ్రతోదీర్ణదీప్తి
నహహా! నీపుత్రుఁడౌ గాంధియులతివాఁడె?
చ. అమృతపుసోనలుట్టిపడ హాయిగ నేఁడు స్వరాజ్యగీతి సౌ
ఖ్యముగనుపాడుచుండె వినుమా! "నొకయేటస్వరాజ్యసిద్ధిసు
మ్మమలకరప్రభాంచితసహాయనిరాకరణార్క-బింబతే
జముపరిసరించినంత నిది సత్య"మటంచు మహాత్ముఁడల్లదే!
సీ. చెప్పినంతకు జేసితీరుటె కాని
జవదాటి యెఱుఁగని సత్యమూర్తి
ధారవోయుటెగాని తత్ఫలాపేక్ష సుం
తయు నిచ్చగింపని త్యాగరాజు
భీష్మించుటే కాని విడుపేమొ తెలియని
ప్రథితభీష్మాచార్యవరసుకీర్తి
తవవలెనే సమస్తమ్ము జూచుటె కాని
భువి స్వార్థ మెఱుఁగని బుద్ధమూర్తి

గీ. విశ్వకల్యాణమొనరింప విష్ణుమూర్తి
దివ్య తేజోవిభాసి గాంధీమహర్షి
నవని నాచంద్రతారార్కమలరుసల్లు
దీవనలొసంగుమా భారతీమతల్లి!

## —* స్వ రా జ్య సం దే శ ము. *—

సీ. హిందూబ్రిటిష్ప్రభుత్వాంధత్వమున ఖిలా
ఫత్తునకైన విపత్తువలన
పరిపాలనాధురంధరుడో బ్రిటిష్మంత్రి
త్రొక్కుకర్కశమైన త్రోవవలన
తీవ్రదీప్తి మహమ్మదీయసోదర్యవ
ర్గమ్ముపైబడ్డకష్టమ్ము వలన
ప్రాణతుల్యమైన ప్రాజ్యతుర్కీరాజ్య
ధర్మాసనకగు విఘాతమ్ము వలన

గీ. ధర్మవిదులెల్లరును బ్రిటిష్ కార్మదమ్ము
దగ్ధమొనరింప విధ్యుక్త ధర్మమగుట
ప్రభుతకిక సహాయమ్ము నిరాకరింప
నడుము గట్టంగవలయు హైందవజనమ్ము.

సీ. పంజాబు దౌర్గత్య బాధ్యుడెంతయును మై
కేలోడ్వయరుని శిక్షింపరయ్యె
నిరపరాధుల, బ్రజానీకమ్ము ద్రుంచిన
యుద్యోగులకు శిక్షనొసగరయ్యె

ప్రభులు, కామన్స్, దౌర్జన్యమూమోదించి
రేకాసి జాలివహింపరయ్యె
మొన్న వైస్రాయియు తనయుపన్యాసమం
దున ననుతాపమున్ జూపడయ్యె
గీ. న్యాయమెందు వెదకిన గన్పట్టదయ్యె
హైందవమహమ్మదీయ స్నేహమ్ముప్రబల
భారతీయులారా! బహిష్కారదీక్ష
పూర్ణమగు స్వరాజ్యము నందబూనరయ్య!
సీ. ఘనబిరుదావళుల్ గౌరవోద్యోగముల్
నియమితపదవులున్ విడువవలయు
గౌరవార్థము దొరల్ గావించువిందులున్
దర్బారులున్ విడనాడవలయు
"బ్రిటిషుకార్ఖానాల" వెలివేసి జాతీయ
విద్యాలయములు స్థాపింపవలయు
న్యాయవాదులు క్రమేణా కోర్టులనుమాని
పంచాయతీల నేర్పరుపవలయు
క్రొత్తకౌన్సిల్సుకు గూడదభ్యర్థులై
నిలువ, నిల్చిన వోట్లు నియరాదు
గీ. సైనికులును, కూలీల్, గుమస్తాలుగాని
వృత్తికై మెస్పటామియా వెడలరాదు
అన్యదేశవస్త్రప్రవాహమ్మునాపి
త్యాగమును జూపవలయు సోదర్యులార!

సీ. మూలమూలలబడి బూజెక్కియున్నట్టి
    చేతిరాట్నాల సంగీతగరిమ
ప్రోత్సాహమదినభఃపుష్పమ్ముగాగ బె
    ల్లడరెడు సాలీలహస్తపటిమ
దేశీయవస్తుల తెగల నిండారు దు
    కాణాల బల్ప్రభా కాండదీప్తి
ఆబాలగోపాల మతిహర్షమున స్వదే
    శీయవస్తులవాడు చెలువు మురువు

గీ. త్యాగమే పరమావధిగాగనలరు
భరతసుతులార ! ఇదియె క్రమ్మరగనంగ
భాగ్య మొదవె, గాంధిమహాత్ముప్రతిభకలిమి
కైకొనుడు ! లెండు !! వడి బహిష్కారనీతి.

చ. గెలిచినవాడు దానమెది కేరి పరాజితునంద జేసినన్
గెలువగబడ్డవాని దగు క్షేమము కోసముగాదు, స్వార్థమున్
దలచియెకాని; యిందులయథార్థమెఱింగిసమస్తరీతులన్
వెలుచనత్యాగశీలురయి పేర్మిస్వరాజ్యమునందుడైందవుల్

సీ. ప్రధిత "వందేమాతర" ధ్వజమ్మదె ! ముందు
    మిన్నంది కడువిజృంభించుచుండ
క్రౌర్యవిధ్వంసి, జగన్మోహనుడు, గాంధి
    సారథియై ప్రౌఢి జాటుచుండ
భారతజనసభాపార్థుడజేయుడై

పాంచజన్యమును పూరించుచుండ
ధర్మసంరక్షణార్థమ్మైన భారత
పుత్రవాహినులు నుప్పొంగుచుండ

గీ. బ్రిటిషుదుర్మదకౌరవ్య పటలినెల్ల
ధర్మయుద్ధమ్మునందు దగ్ధమ్మొనర్ప
వడి స్వరాజ్యరథమ్మదే! బయలుదేరి
వచ్చెడును; రారె! "జే!!" యంచు భ్రాతలార!

## అ స హా యో గ శా స న ము.

సీ. ప్రస్తుతపాలకుల్ ప్రజలవిశ్వాసంబు
పూర్తిగానేడు కోల్పోయియుంట
హైండఫుల్ వడి స్వరాజ్యము నిప్పుడే ప్రతి
ష్ఠింపనిచ్చలత భీష్మించియుంట
జన్మహక్కులను ధ్వంసము జేయుదౌష్ట్యమ్ము
బ్రదుంచు పద్ధతులు నిర్ధూమమగుట
పంజాబునకు కిలాఫత్తునకును నాప
రాధవాగ్నిమజెంత రగులుచుంట

గీ. ఇండియాప్రభుత నికబహిష్కరించి
వలయుచో పన్ను లెగబెట్ట పట్టుబట్టి
సత్వరంబె పూర్ణస్వరాజ్యంబునంద
దీక్షవహియింపవలె భారతీయులార!

మ. మునుమున్నాంగ్ల నిరంకుశప్రభుతనిర్మూలింపగా బద్ధకం
కణులై తర్కములెల్లమాని పిడపన్ పైజూచుకోవచ్చుతత్
క్షణమే మీరికలేచి రావలెగులాంఖానాలబోనాడిహె
చ్చినకూర్మిన్ భరతాత్మజుల్ జననిరక్షింపంగధృత్యోన్నతిన్

శా. కావేషీలను బూనియొండోరులు నిషాకరంబుగా నైకమ
త్యావైశద్యము రూపుమాయగనునన్యాయంబుపాలైయిటే
లా? వైరుధ్యముమీకు మానవలెధర్మంబెంచియీకోర్టులన్
సేవాబంధముడుల్చి మీజననిరక్షింపంగ నుంకించినన్.

ఉ. తల్లికిపిల్లకున్ పగలుదార్కొనజేసి ధనమ్ముదోచు నీ
కల్లవకీలువృత్తిమనకా! యుచితంబగు జీవయాత్రమే
జెల్లునుగాక జీవములె జెల్లునుగాక తదన్యరీతులన్
తల్లియసంబునిల్ప జనదా? వినరాదె? వకీలుసోదరుల్!

ఉ. హోరునపారునీ ధనమహోజ్జ్వలవాహిని హిందుదేశపున్
తీరముమీరకుండ కడునేరుపుతో నరికట్టి స్వాంతవ్యా
పారమపారమైచెలగ భారతదేశ దరిద్రమంత రూ
పారగజేయగావలయు నైందవులార! ధృతిప్రమేయులై.

సీ. హిందూముసల్మాను లేకమైయన్యోన్య
రాగసంపద తులతూగవలయు
వడిబ్రాహ్మణేతర బ్రాహ్మణుల్ పోరాట
మీపాటిజాలించి మెసగవలయు
అంటరానితనంబు నవలపోదోయమ

NATIONAL ARCHIVES OF INDIA

శాధిపుల్ ప్రజలుగడంగవలయు
ప్రజల విశ్వాస దూరగులైరటన్న
నిందపోలీసు బాపుకొనంగవలయు
గీ. త్యాగులై దొరతనపుటుద్యోగులెల్ల
సాయ మసయోగసిద్ధికి జేయవలయు
త్రికరణముగ నహింస యేదీక్షగాగ
వడిస్వరాజ్యమ్ము స్థాపింప గడఁగవలయు
ధీరవరులార! భారతశూరులార!
చ. తరుణమువచ్చె హైందవుల త్యాగబలమ్ముపరీక్ష జేయ దు
ర్భరమగు కష్టనష్టములు పైబడుచున్న క్షమన్స్వరాజ్యమి
త్తఱి నెలకొల్పగావలెనుదారతనెల్లరుదీక్షమై తిల
కన్స్మరణస్వరాజ్యపున్నిధికిసాయపడన్వలె హైందవాత్మజుల్

దేశ బాంధవ స్వాగతము.

సీ. పరిపాలనాధురంధర యుగంధరమహా
చతురవిధిజ్ఞ! స్వాగతమునీకు
కార్యదీక్షావ్రతోత్కర్ష భీష్మాచార్య
ఘనయశస్సాంద్ర! స్వాగతమునీకు
మాతృపాదధ్యాన మహిత శివాజీ య
ఖండసత్కీర్తి! స్వాగతమునీకు
కడుసధర్మముపాలి గండరగండ వి
ఖ్యాతధర్మజ్ఞ! స్వాగతమునీకు

గీ. తతసనాతనధర్మ సంస్థాపనైక
కార్యదీక్షాపటిష్ఠ! స్వాగతమునీకు
ప్రథిత శ్రీకొండ వేంకటప్పయసుధీంద్ర!
స్వాగతము దేశ బాంధవా! స్వాగతంబు.

సీ. హృదయసీమలను సమ్ముదితాంకురమునాటు
ఘనవనమాలి! స్వాగతమునీకు
ఆంధ్రమహోన్నత్య మఖిలదిక్కులజాటు
కంకణాభరణ! స్వాగతమునీకు
దాస్యబంధప్రవిదారణ సుప్రతి
జ్ఞాపరిపాల! స్వాగతమునీకు
ధర్మసంరక్షణోద్యమ వ్యాపనాచార్య
గాంధివిధేయ! స్వాగతమునీకు

గీ. హైందవాంగన గళతారహారమునను
పతకమున నొప్పు నాంధ్రప్రపంచమునను,
పరగు మణిభూష! వేంకటప్పయసుధీశ!
స్వాగతము, దేశబాంధవా! స్వాగతంబు.

ఉ. చీకటులెల్లెడన్ ప్రబలి చిత్తములెల్ల భయాబ్ధిమున్గి చీ
కాకుపడన్ స్వరాజ్యరవిగ్రక్కునదూరుపుకొండదోచెడిన్
గాక, దొలంగెఘున్ దిమిరకాంక్షపటమ్మన వేగుచుక్కనా
మాకడకేగుదెంచి, తసమాననుధీవర! స్వాగతంబిదే!

చ. బలసి నిరంకుశప్రభుతవారిదముల్ జగమంధకారమా
దలమల నొందజేయగ, సహాయనిరాకరణప్రగాఢ నో

NATIONAL ARCHIVES OF INDIA

జ్వలితసమీరపాటవము పశ్చిమదిక్కున బారవైచు నం
చలఘుతపోనిధీ! తెలుప నర్మిలివచ్చితి స్వాగతంబిదే!

సీ. ఒకప్రక్కదాసు వేఱొకప్రక్కపాలు మే
        ల్వింజామరల్వాని విసరుచుండ
పృథుకవీంద్రుండు రవీంద్రుడిందు త్వత్కీర్తి
        జగములెల్లెడలందు జాటుచుండ
దివ్యవిస్ఫూర్తిగాంధీమహాత్ముండు వి
        చిత్రముల్ జూపి రంజింపుచుండ
కడుపారగన్న గంపెడుబిడ్డలును మహా
        హ్లాదమ్మునన్ "జయం" బనుచునుండ

గీ. చిన్నిముద్దులపట్టి, మాయన్న, కొండ
వేంకటప్పయపేర్మి నియంకపీఠి
నలరుచుండ, నీభాగ్యమేమనగవచ్చు!
జననిరో! నీకు జయము నిశ్చయముసుమ్మ!

## రక్తాభిషేకము.

సీ. మలమలమాడ్చు నుమ్మలికంపుటెండలో
        పసికూనలను నిల్వబాచినారు
గుఱ్ఱాలదోలుపెన్ గోరడాల దయమాలి
        ముద్దుకుఱ్ఱల జావ మోదినారు
ఘోరాలకోడి పొన్నూరుబోయిునను బ
        ట్టించి కందులను బాధించినారు

"ఓర్వలేమింక మెట్ట్రో" యన్న వినక ర
క్తాభిషేకమునంది యలరినారు
గీ. శక్తినంతయుజూపి పంజాబునందు
నిండి యాదొరతనమువా; రింకమీరు
గొడ్డువారుగాక యనుంగుబిడ్డలున్న,
మాన్పరారె! సోదర్యావమానభరము
పుణ్యగుణులార! భారతపుత్రులార!
సీ. "నిదురపోమీపక్క నెదిగిన మగల మీ
రేల? యావలకు బోనిచ్చి" రనుచు
"మీరైకలనుజించి పారవైచి పోలీసు
గమిపరీక్షించు వక్షమ్ము" లనుచు
ముసుగులు బలవంతముగ నూడదీసి "మా
తోరారె! గుర్తిమ్మరనూర" ననుచు
"కేలుదోయిని కాళ్ళక్రిందుగాజొప్పించి
చెవులు పట్టుకొనుండి యువిద" లనుచు
గీ. పశుబలముజూపి యవమానపరచినారు
చలమువహియించి దొరలు పంజాబుసతుల;
మాన్పరారె! మీకింతేని మానమున్న,
అక్కసెల్లెండ్రి నెవ్వాగ నన్నలార!
గీ. చేయపలెనంచు నపకృతి జేసియున్న
సోదరులరక్తమిరుగేల మేదికొన్న

NATIONAL ARCHIVES LIBRARY
No. 2777
Date 2.3.72
GOVT. OF INDIA

నిండియూ దొరతనమువారిచ్చునీవి
కొనగలామె? నెత్తురుకూడు దినగలామె?

—* పాంచాలమానభంగము. *—

మ. అరెరే! ఆంగలదుస్ససేను డధికారాంధుండునై యల్లదే!
వరసాధ్వీతిలకాయమానమగు నాపాంచాలమానంబహో!
చెఱుపన్ గావరె! లేరెమానధనులిస్సీ! యంచుకుయ్యాడగా
తరయన్ రాదెమగంటిమెంతటిదె? నాహా! తల్లిరక్షింపరే,

మ. దురితాత్ముండు సుయోధనోడ్వ్యయురుబల్ తుచ్ఛుండు, పాం
చాలభాస్వరమానంబును భంగపుచ్చి తొడయాస్ఫాలిం
చెడున్ నేడు సోదరులారా! మనపౌరుషంబెచట దగ్ధం
బయ్యెసైరింపదుర్భరమై మించు పరాభవాగ్నినిక చ
ల్లార్పంగ నుంకింపరే!

మ. ఖలుడౌ నాడయరాసురుం డదియె! సత్కారంబుగైకొంచునె
ట్టులప్రేలెండు నెదుర్మదాంధుడయి నేడున్ గూడ; పంజాబుబి
డ్డలసర్వంబునుమున్న మ్రింగునదికట్టా! యింతయున్ జాలకన్
తరమానే భరియింప నిప్పుడయినన్ దౌష్ట్యమ్ముపోకార్చరే!

మ. అవురౌరా! ధనమెల్లదోచిననుమాటాడంగ లేదింతయున్
పవరంబుల్ పటుకాటకంబుల నిజప్రాణాలుపోలక్ష్యమం
టె? విలోకింపమె? గడ్డిపోచవలెగానీ మానసంబేర్చు నీ
యవమానంబు సహింపనౌనె ధృతిలేదా పూనరాదోకో హైం
దవులారా! అసహయోగదీక్షనిపుడైనన్ వేయహింసోద్ధతిన్.

## —। ఆ దే శ ము. ।—

సీ. కరములు ఫాలభాగమున జేర్చి తపించు
కన్నతల్లిని మీరు గావ రేల?
చినుగుగుడ్డలుగట్టి జీర్ణించిశల్యమౌ
తల్లిదుస్థితినింత దలప రేల?
తనపుత్రులపదంబువిని యశ్రులనునింప
పుత్రశోకముబాపఁ బూన రేల?
దొరలు తనకు జేయు దుర్ణయంబుల బాపి
జననిరుణమును దీర్చరది యేల?
గీ. మాతృభక్తియె యెక్కుడో భ్రాతృలార!
దేశ సంకటమును బాప నాశయున్న
గాంధి చెప్పినచందాన గ్రాలరయ్య
తివిరిమాతృశృంఖములఁ ద్రెంపరయ్య!
సీ. భారతాంబయె మీకు పాలిచ్చిపెంచిన
తల్లియంచును మీరు దలతు రేని
ఆలుబిడ్డలయందు నభిమానమనుమాట
హృదయాబ్జమున మీరు నెసగ నేని
తలలెత్తి మీకింక ధరపైనియశమ్ముతో
గాలంబుగడుపంగ గాంక్ష యేని
అతిస్వచ్ఛమైన భారతరక్తమొరల ప్ర
వాహంబురీతిని పారు నేని

గీ. కన్నతల్లిని సిగబట్టి కలతబెట్ట
సిగ్గులేదె చూచుటకు? దేశీయులార!
భరతభాస్కరుడపరాబ్ధి బడకమున్నె
తెలివిగని తిమిరమును ఛేదించరయ్య!

ఉ. హైందవవీరులార కడుహైన్యపదంబుల గ్రుక్కి ఘోర మీ
కుందగునే యశోరమను గొల్లగనమ్మగ పండుగంచు ? నే
వాంధత నన్యుతో మధురస్నానములందినుకంటె స్వేచ్ఛమై
కందఫలంబులందినుచు కానలకేగ శుభంబుగాదొకో

## —♦ అభాగ్యపిశాచము. ♦—

సీ. పశ్చిమదేశముల్ పటుతరాజ్ఞానగా
ఢాంధకారమున గొట్లాడునాడు
పాశ్చాత్యు లతిఘోరవనవాటముల దిగం
బరులై మృగములట్లు దిరుగునాడు
అభినవనాగరకాస్థసీమల్ మహో
న్నతమ్మైలై యలరారునాడు
పృథుకళాశూన్యమై శ్వేతప్రపంచక
మూరుపేరును లేక యున్ననాడు

గీ. ఘనహిమాలయ పర్వతాగ్రమున నిలిచి
కరుణయావత్ప్రపంచంబు నరయునీకు
కడక భాగ్యపిశాచిసోకుడున నేడు
కటకటా! ఎట్టిగతిపట్టె! కల్పవల్లి!

సీ. కట్టగుడ్డయు తినగా తిండియును లేక
కలతనొందుట కేది కారణంబొ?
తరియింపదగిన సాధనమైన సద్భక్తి
కానబట్టుట కేది కారణంబొ?
అరిభీకరంబైన యతులధైర్యంబు పో
కార్చివైచుట కేది కారణంబొ?
ఆగతానాగతంబరయు విజ్ఞానంబు
బీరువోవుట కేది కారణంబొ?

గీ. అట్టి పరకీయనాగరకాసురుండె
తనివితీరక రుధిరంబు త్రాగి త్రాగి
రత్నగర్భను శల్యగర్భగ నొనర్చె;
తివిరి తెకటార్చరే! భారతీయులారా!

సీ. తలచూపకుండ స్వాతంత్ర్యభావముల జం
పిన పిశాచం బాంగ్లవిద్య కాదె!
చెలువారకుండ దేశీయ వృత్తులను మా
పిన వేలుపురు వాంగ్ల విద్య కాదె?
అరివీరులకు గుండెలదరించు ప్రభ నొంచి
భీరు జేసినదాంగ్లవిద్య కాదె?
పృథులస్వయంనియంతృత్వ శక్తి నడంచి
విషబుద్ధి నిడె నాంగ్లవిద్య కాదె?

గీ. పెటికె దేశీయతను నాంగ్లవిద్య కాదె?
పెంచె బానిసలుగ నాంగ్లవిద్య కాదె?

చాలునిక నైన తనియరే! మేలుకొనరె!
ఆత్మధర్మమునిల్పరే! ఆంధ్రులార!

సీ. అధికజనాభిమతాచార మెడప మా
తృద్రోహమేదక్క వృద్ధిలేదు
మనమింతవఱకు బొందినకష్టములకంటె
నధికకష్టములింక నవని లేవు
పడరానికష్టముల్ పడి గడించిన ఆత్మ
శక్తినింధనము పాల్సలుపరాదు
"నిలుచుమార్గమ్ముగాన్పింపదే" యను వృథా
రాట మింకిప్పుట బాటికాదు

గీ. మనుజునకు కష్టములురాక మ్రాకునకును
వచ్చునే? యింతమాత్రన భయ మదేల?
కులయశమ్ములే మొదలంట గూలుచుండె!
లేవరే! మీకుమగటిమిలేదె? అకట!
దళితధృతులార! ఆంధ్రసోదర్యులార!

సీ. పొడగానరే! లేచిపడెడు పంజాబు సో
దర్యబృందంపు రక్తంపుటలలు
మైసోకదే! ముసల్మానుసోదరమత
ప్రతిభగాల్చు మహాపరాభవాగ్ని
వినరాదె! గర్భనిర్భేదమై వలసరా
జ్యముల గుండెడు సోదరార్తరవము

తెలియరారే! పశుబలమె నేడునుబూని
పరిబలెడు నిండియా ప్రభుతమదము
గీ. తోచలేదె! విదేశజుల్ దోచుచుంట
సిగ్గుగాదె! బానిసలై కృశించుచుంట
కటకటా! యెందు మీ యాత్మపటిమ దాగె?
తరుమరే! అభాగ్యపిశాచి సోదర్యులార!

సీ. అడుగంటెనే? స్వరాజ్యము ప్రతిష్ఠించిన
ఘనశివాజీనాటి కార్యదీక్ష
మరిగ్గెనే? కంపెనీమద మడంచిన హైద
రాలిసాహెబు మనోనందదీప్తి
చెదరెనే? వైరినెంచిన మహాటిప్పుసు
ల్తానునాటి యఖండధైర్యపటిమ
పారదేమీ శరీరారామసీమ నా
నాసాహెబు మనఃప్రణాదశక్తి
చెడెనె? ఝాన్సీమహాలక్ష్మి శీలమహిమ
లేశమేని మగంటిమి లేదెమీకు?
బెదరకీయభాగ్యపిశాచి నదమరయ్య!
శూరవరులార! భారతసూనులార!

మ. చెలపాడించియధర్మరాక్షసిమహోఘుంకారహుంకారముల్
సెలగగా శేషపురక్తబిందువునుబీల్చెన్ గ్రొవ్వి; సందేహమై

బాలిచేఁ దేహమెనిల్చునో నిలువదేమో? జీవుడున్నప్పుడే
తిలకింపఁగడసారి; అమ్మమిమ్ము బ్రీతిఁ బిల్చెదఁ రారోకో.

ఉ. భారతమాతనొంచెడు నభాగ్యపిశాచము బారద్రోలియిం
పార స్వరాజ్యవైభవమునందగ కంకణధారులై, మహా
ధీరవరేణ్యులన్నలుకు తెల్లము జేయరె! పేరునిల్పరే!
భారతపుత్రులార! కడుపారగ గాంచిన తల్లిగావరే!

* * * *

సీ. సీతామహాలక్ష్మి శీలంబు జెఱుపయ
త్నింపరావణుడు నశింపలేదె?
పదరి ద్రౌపదిమానభంగంబొనర్పబో
కౌరవాన్వయము దగ్ధంబుకాదె?
దమయంతి నల యరణ్యమున బట్టుకొనంగ
బోయి కిరాతుండు బుగ్గికాడె?
అలశచీదేవి పొందాశించి నహుషుండు
జగతి స్వరూపనాశనముగసడె?

గీ. ఎవడు పరకాంతలగలంచి వృద్ధిపొందె?
భారతాంబరో! సందేహపడ నదేల?
నేడు నీపుత్రికల గడున్వాతలనిడిన
యసురసామ్రాజ్యదౌర్మార్గ్య మణగిపోదె?

* * * *

ఉ. నాడుకదామహోత్సవమునాడుకదావిజయప్రమోదముల్
నాడుకదా నిరత్యయవిలాసమునన్ దులదూగుభాగ్యమా
నాడుకదాలభించును మనంబునకెంతయుహాయి, యింకనే
నాఁడు స్వరాజ్యమైందవజనప్రకరమ్ముగడించి మించునో.

అ స యో గ పా శు ప త ము.

అదె! చనుదెంచె కాచుకొనుమందుకృతఘ్నతయున్నతఘ్నులున్
చదియును తప్పదింతయును సత్యము! గాంధిమహాత్మపార్థసా
రథి, విజయాఖ్యకాంగ్రెసు, దొరంకొని యేసినవాడు యేసియు
న్నదెయసయోగపాశుపతమాంగ్లప్రభుత్వనిరంకుశత్వమా!

చ. వడినసయోగపాశుపతవహ్ని భుగాయితమై యజాండమె
ల్లెడ నిబిడీకృతంబయి రహించెను; నీర్ష్యదురాశమోసముల్
పొడవడగెన్ మఱింక జెడుపోకడలీయెడసాగిరావు నీ
కడుగిడచోటు లేదిచట నాంగ్లప్రభుత్వ నిరంకుశత్వమా!

గీ. నీమహాటోపమిక నారునెలలలోనె
సమసెడు! వినాశకాలమాసన్నమయ్యె
చేసికొనుమింక నీవేమిచేయగలవొ
కుటిల ధూర్తనిరంకుశోత్కటపిశాచి!

చ. సలలితభారతాంబయె ప్రచండమహత్త్వపటుత్వతత్త్వసం
కలితము యేని, గాంధియె, జగత్త్రయమందుమహాత్ముడేసభూ
స్థలి నసయోగపాశుపతసాత్త్వికదివ్యశరంబమోఘమే,
నలఘు నిరంకుశారి నెలలారిట భస్మముగాకపోవునే!

## భ ర త వా క్య ము.

ఉ. మానమె పెన్నిధానమని మానససీమదలంచి యొక్కచో
ప్రాణమునైనకాన్కనిడి ప్రాభవమైనస్వతంత్రవృత్తమెం
తేనిలుపంగలట్టి యతిధీరత భారతమాత నిత్యక
ల్యాణము పచ్చతోరణమునైయలరారెడుగాకనిమ్మెయిన్

NATIONAL ARCHIVES OF INDIA

# స్వరాజ్యగీతామృతము.

---

దీనివెల 0—2—6.

నాలుగుపుస్తకములకంటె తక్కువ ఆర్డరుయిచ్చిన యెడల వి. పి. గా పంపబడవు. నాలుగుకంటె తక్కువవలయువారు ఎన్నిపుస్తకములు కావలయునో వానిఖరీదునకు సరిపడు తపాలబిళ్లలనుపంపుచు పోష్టుఖర్చునకై యొకఅణా వెలగల తపాలబిళ్లను పైగాపంపినయెడల పుస్తకములు బుక్కుపోష్టుద్వారాపంపబడును.

వలయువారు;—

పందిరి మల్లికార్జున రావు,

రాజమండ్రి.

NATIONAL ARCHIVES OF INDIA

# జాతకము—ప్రశ్న

కావలసినవారు వారిజాతకచక్రముయొక్క నకలుగాని సరియైన జననకాలఘడియలుగాని వ్రాసి పంపినయెడల జాతకునియొక్క రూపము, స్వభావము, శరీరదార్ఢ్యము, ధనవృద్ధి, సోదరసోదరీవృద్ధి, మాతృసౌఖ్యము, భూలాభము, భూవ్యయము, విద్యాభివృద్ధి, వాహనసౌఖ్యము వివరముగా పుత్రపుత్రికా సంతానవృద్ధి, శత్రువృద్ధి, రోగము ఋణము, కళత్రము. కళత్రముయొక్క ఆయుర్దాయము, ద్వికళత్రయోగము, జాతకునియొక్క ఆయుర్దాయము, భాగ్యము, పితృసౌఖ్యము, ఉద్యోగము, జీవనము, లాభము, వ్యయము మొదలగు యావత్తుసంగతులు ఇంకను ఇదివరకు జరిగిన విశేషాంశములును వ్రాసి వి. పి. ఖర్చులుసహా రు 1—4—0 లకు వి. పి. గా పంపబడును. ఈవ్రాసిన సంగతులు సరిగానున్నయెడల పూరాజాతకము శాస్త్రసమ్మతముగ తయారుచేసి పంపబడును. పూరాజాతకమునకు 5—0—0 లు చార్జీచేయబడును. ముందు 2—0—0 రూపాలు అడ్వాన్సు పంపవలయును అట్లుపంపగానే జాతకము తయారుచేసి మిగిలిన 3—0—0 లుకు వి. పి. గా పంపబడును. జన్మనక్షత్రము మాకు పంపినయెడల మెవరికి ఏబాపతు ప్రశ్నకావలెనో ఫలితము సరిగావ్రాసి పంపబడును. అందుకు 1—0—0 చార్జీఅగును.

ఆకెళ్ళ వేంకటశాస్త్రి, దైవజ్ఞుడు,

గోపాలపురం, కొత్తపేటపోస్టు, గోదావరిజిల్లా.

[illegible]

రాజమహేంద్రవరము.

---

అనుభవ ప్రక్రియలు.

అజీర్ణగజకేసరి:—తు 1 కి రు 2—0—0 ఇది సర్వవిధముల అజీర్ణములుపోవును.

ః సూచిసంహారణి:—(కలరామందు) రెండుమోతాదులతో గుణ మొసంగును సీసా 1 కి 1—0—0

ప్రమేహాంతకము.

సెగలకుమందు ఇది అన్ని సెగలు పోగొట్టును. ఇది సత్వములచే, చేయబడిన ఘృతము పదిరోజులమందు రు 2—0—0

సవామేహసంజీవిని.

ఇది దుష్టమగు వ్యాధిని కుదుర్చును. సిద్ధక్రియలచే తయారుచేయబడిన ఘుటికౌషధము శరీరము పగిలి నీళ్లుకారుట మానును. 43 మాత్రలు రు 2—0—0

స్వేత్రఘ్ని

పెదవులమీద శరీరముపైని సవామేహమున గలిగిన తెలుపుపొడలు మొ॥ పోగొట్టును. సీసా 1 కి రు 1—0—0

ఋతుశూలనివారిణి

ఇది ముట్టులోని కడుపునొప్పులను శీఘ్రముగ పోగొట్టును.

సుధాకరాంజనము

NATIONAL ARCHIVES OF INDIA